రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



# ఉద్దండుల నేల..










## రాష్ట్ర సారథులను అందించిన వికారాబాద్

**స్థానిక రాజకీయాలకు రాష్ట్రస్థాయి గుర్తింపు**

**రాజకీయాలను శాసించిన మర్రి చెన్నారెడ్డి**

**ఒకసారి వికారాబాద్, మరోసారి తాండూరు నుంచి ఎమ్మెల్యేగా విజయకేతనం**

**రెండుసార్లు సిఎంగా, గవర్నర్‌గా సేవలు**

**వికారాబాద్ నుంచే మూడుసార్లు అసెంబ్లీకి ఎన్నికైన గడ్డం ప్రసాద్**

**కేబినెట్ మంత్రిగా గుర్తింపు - అసెంబ్లీ స్పీకర్‌గా కీలక పాత్ర**

**టిడిపి నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చంద్రశేఖర్**

**రెండుసార్లు కేబినెట్ మంత్రిగా బాధ్యతలు**

**ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ కొట్టిన కాలే యాదయ్య**

**(ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి)**
వికారాబాద్ జిల్లాకు రాష్ట్ర రాజకీయ చిత్రపటంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇక్కడి నుంచి ఎదిగిన ఎంతోమంది రాష్ట్రంలో హేమాహేమీల సరసన నలిచారు. ప్రధాన ఎన్నికల్లో విలక్షణ తీర్పును అందించే ఇక్కడి ఓటర్ల గౌరవాన్ని ఇనుమడింపచేసే విధంగా పలువురు నేతలు రాష్ట్రస్థాయిలో చక్రం తిప్పి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.

రాష్ట్ర రాజకీయాలను శాసించిన దివంగత మాజీ సిఎం మర్రి చెన్నారెడ్డి వికారాబాద్ వారే కావడం గమనార్హం. మర్పల్లి మండలం సిరిపురం గ్రామానికి చెందిన మర్రి గతంలో ఒకసారి వికారాబాద్, మరోసారి తాండూరు నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రెండుసార్లు సిఎంగా, పలు రాష్ట్రాల గవర్నర్‌గా సేవలు అందించిన ఘనత చెన్నారెడ్డికి దక్కింది. ప్రస్తుత స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కూడా వికారాబాద్ ప్రాంతం నుంచే మూడుసార్లు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. తాండూరులో జన్మించినప్పటికీ మర్పల్లి నుంచి తొలిసారి ఎంపిపిగా విజయం సాధించారు. 2008 ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించి తొలిసారి ఎమ్మెల్యే అయిన ప్రసాద్‌కుమార్ 2009లోనూ గెలుపొందారు. 2012-14 వరకు రాష్ట్ర కేబినేట్ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. రెండేళ్ల నుంచి అసెంబ్లీ స్పీకర్‌గా కొనసాగుతున్నారు. మరో నేత డాక్టర్ ఏ.చంద్రశేఖర్ ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి 1985లో తొలిసారి తెలుగుదేశం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆయన వరసగా 1985, 89, 94, 99, 2004 ఎన్నికల్లో ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడం విశేషం. రెండుసార్లు కేబినేట్ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. చేవెళ్ల నుంచి వరసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన కాలె యాదయ్య కూడా వికారాబాద్ నియోజకవర్గంలోని నవాబ్‌పేటకు చెందిన వారు కావడం గమనార్హం. 2014, 2018, 2023 ఎన్నికల్లో వరసగా విజయాలు సాధించారు. 1982-83లో హైదరాబాద్ పార్లమెంటు స్థానానికి పోటీ చేసి కేవలం 2 వేల ఓట్లతో ఓడిపోయిన బంట్వారం ప్రభాకర్‌రెడ్డి కూడా వికారాబాద్ వాస్తవ్యులే. ఆయన కార్పొరేషన్ ఛైర్మన్‌గా కూడా పని చేశారు. ఇలా ఎంతోమంది రాజకీయ ఉద్దండులకు జన్మనిచ్చిన వికారాబాద్‌లో ఎన్నికల్లో పోటీ చేయాలంటే కత్తిమీద సాము చేయడమే అంటున్నారు.

**అంచెలంచెలుగా మున్సిపాలిటీ స్థాయి..**
**వికారాబాద్‌కు విచిత్ర కథ**

ప్రకృతి అందాలకు నెలవు వికారాబాద్. ఐదారు కిలోమీటర్ల దూరంలో అనంతగిరి కొండలు విస్తరించాయి. ఎత్తైన ప్రదేశం, చల్లటి ప్రాంతమిది. సముద్ర మట్టం కంటే 702 (2,303 అడుగులు) మీటర్ల ఎత్తు ఉన్నట్లు గుర్తించారు. రాష్ట్ర ఉష్ణోగ్రతలతో పోల్చుకుంటే 4 డిగ్రీలు తక్కువగా ఉంటుంది. ఆంధ్రా ఊటీగా పిలుస్తుంటారు. నిత్యం వికారాబాద్‌కు పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. వీకెండ్స్‌లో మరీనూ. అంతటి చరిత్ర గల వికారాబాద్ మున్సిపాలిటీ ఆవిర్భవించేందుకు ఎన్నో అవాంతరాలు దాటి రావాల్సి వచ్చింది. వికారాబాద్ 1987 వరకు గ్రామ పంచాయతీగానే కొనసాగింది. సర్పంచ్‌లే పరిపాలించారు. పట్టణం క్రమంగా విస్తరించినా మున్సిపాలిటీగా గుర్తించలేకపోయారు. అసెంబ్లీ ఏర్పడిన కొత్తలో రెండుసార్లు జనరల్ స్థానం అయినప్పటికీ తర్వాత ఎస్‌సికి రిజర్వు చేశారు. రాష్ట్ర స్థాయి నేతలు కూడా వికారాబాద్‌ను విస్మరించారు. 1987లో తొలిసారి మున్సిపాలిటీగా ఆవిర్భవించింది. తొలి చైర్మన్‌గా డాక్టర్ దేవదాసు ఎన్నికయ్యారు. అయితే, ఆ తర్వాత 1995లో నగర పంచాయతీగా మార్చారు. ఆ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థి బి.సంజీవరావు చైర్మన్‌గా ఎన్నికయ్యారు. వ్యవసాయశాఖ అధికారి ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చిన ఆయన పలుమార్లు అసెంబ్లీకి కూడా పోటీ చేసి ఓటమి చవిచూశారు. పట్టువదలని విక్రమార్కుడిలా 2014 అసెంబ్లీ ఎన్నికలలో మరోసారి పోటీ విజయఢంకా మోగించారు. ఐదేండ్ల క్రితం ఆయన హఠాన్మరణం పాలయ్యారు. 2000లో నగర పంచాయతీగా ఉన్న వికారాబాద్‌కు మరోసారి మున్సిపాలిటీ హోదా దక్కింది. ఆ ఎన్నికలలో తొలిసారి మహిళ అభ్యర్థి జయా నర్సింగ్‌రావు చైర్‌పర్సన్‌గా విజయం సాధించారు. ఆమె హయాంలో ద్వితీయశ్రేణి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేశారు. 2005లో జనరల్ మహిళకు రిజర్వు అవ్వగా... పుష్పలతారెడ్డి చైర్‌పర్సన్‌గా గెలుపొందారు. 2014లో వి.సత్యనారాయణగుప్తా, 2020లో చిగుర్లపల్లి మంజులా రమేష్ గుప్తాకు మున్సిపల్ పీఠం దక్కింది. ఈ నేపథ్యంలో ఈసారి రిజర్వేషన్ కోటా ఎలా మారుతుందోనన్న ఉత్కంఠ ఆశావహుల్లో నెలకొంది.

**34 వార్డులు 58,117 మంది ఓటర్లు**

వికారాబాద్ పట్టణ జనాభా తక్కువే. 34 వార్డులలో 58,117 మంది ఓటర్లు ఉన్నారు. మహిళలు 29,339, పురుషులు 28,751 మంది, ఇతరులు 27 మంది ఉన్నట్లు ప్రకటించారు. ప్రతి పార్టీలోనూ ఇద్దరుకు మించి అభ్యర్థులు టిక్కెట్లు ఆశిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీలో టిక్కెట్ కోసం పోటీ ఎక్కువగానే ఉంది. బిఆర్‌ఎస్, బిజెపిలలోనూ ఆశావహులు ఉన్నారు. రిజర్వేషన్ల తర్వాత స్పీకర్ ప్రసాద్‌కుమార్ సూచించిన అభ్యర్థులకు అవకాశం లభిస్తుందని పార్టీవర్గాలు అంటున్నాయి. బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగేందర్‌గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్‌పటేల్ తదితరులు సమిష్టిగా అభ్యర్థులను నిర్ణయించవచ్చని భావిస్తున్నారు.

# స్వపక్షంలో విపక్షమా!

## వెన్నుపోట్లే మా కొంపముంచాయ్

**సొంత పార్టీ నేతలే ఓడించారు**

**ఇలా అయితే పార్టీ పురోగతి ఎలా?**

**ఇంటి దొంగలను బయటకు పంపండి**

**కొత్త నాయకత్వంతో పునరుజ్జీవం తేవాలి**

**మహేశ్వరం మండలంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల ఆవేదన**

**దిద్దుబాటు చర్యలు తీసుకుంటామని నేతల హామీ**

**మండల పార్టీ సారథి ఎంపికకు కసరత్తు**



**మహేశ్వరం, జనవరి 8, ప్రభాతవార్త :** మహేశ్వరం మడలం కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా ఉన్న సంక్షోభంపై ఆ పార్టీ నేతలు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. తాజాగా జరిగిన పంచాయతీ ఎన్నికలలో ఎదురైన పరాభవం నుంచి బయటపడి పార్టీకి పునర్జీవం కల్పించాలని నడుంబిగించారు. ఇందులో భాగంగా మహేశ్వరం పట్టణ కేంద్రంలో విఆర్‌ఎస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన పార్టీ సమీక్షా సమావేశానికి సీనియర్ నాయకులు కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఓటమి చెందిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, కార్యకర్తలు అత్యధిక శాతం మంది హాజరయ్యారు. సమావేశంలో కొత్తగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి ఎంపికతోపాటు మండల పార్టీ కార్యవర్గంలో పనిచేయడానికి అభ్యర్థుల ఎంపిక విషయంపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. మహేశ్వరం మండలంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకరావడానికి ప్రణాళిక రూపొందించడానికి కార్యాచరణ రూపొందించారు.

మండలంలో తాము గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పలు సమస్యలు స్థానికంగా పార్టీ నాయకులతోనే ఎదుర్కోవల్సి వచ్చిందని పలు గ్రామాల పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తంచేశారు. కొంతమంది స్వపక్షంలో విపక్షంలా పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారని పలువురు నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీలో ఇంటి దొంగలు అధిక మయ్యారని సర్పంచ్ పదవికి పార్టీ ను ంచి పోటీ చేసిన పలువురు అభ్యర్థులు వాపోయారు. పార్టీకి ద్రోహం చేసిన వారిని పార్టీ నుంచి బయటకు పంపాలని డిమాండ్‌చేశారు. ఈ విషయంలో మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కెఎల్‌ఆర్ తక్షణ చర్యలు చేపట్టాలని విజప్తి చేశారు. త్వరలో పార్టీ సీనియర్లు సమావేశమై ఇంటి దొంగల విషయంపై కెఎల్‌ఆర్‌తో చర్చిస్తామని సీనియర్ నాయకులు నచ్చజెప్పారు. మహేశ్వరం, కెసితండా, ఎన్‌డి తండా, సిరిగిరిపురం, పొరండ్ల, కొళ్లపడకల్, నాగారం, అమీర్‌పేట, దుబ్బచర్ల, కల్వకోల్ గట్టుపల్లి సుబాన్ పూర్ వంటి అనేక గ్రామాల్లో పార్టీలో ఉంటునే పార్టీ అభ్యర్థులను ఓడించడానికి విశ్వ ప్రయత్నాలు చేశారని స్థానికంగా ఆయా గ్రామాల నుంచి సర్పంచ్ పదవికోసం పోటి చేసిన అభ్యర్థుల తోపాటు స్థానికంగా పలువురు కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు.

**అధికారులూ లెక్కచేయడం లేదు**

మహేశ్వరం మండలంలో పని చేస్తున్నా వివిధ శాఖల అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండలంలోని పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు ఈ సమావేశంలో ఆరోపించారు. మహేశ్వరం మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కె. రఘుమారెడ్డి మాట్లాడుతూ మహేశ్వరంలో ఎంపిడివోపాటు వివిధ శాఖల అధికారులపై తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. టిఆర్‌ఎస్ పార్టీకి చెందిన స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డికి తొత్తులుగా మారుతున్న అధికారులపై బదిలీ చేయించాలని పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

మిగతా 2లో

# ప్రజాధనం వృథా

**అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా గోపాల్‌పూర్ రైతువేదిక**

**ఏఈఓ లేక రైతుల ఇబ్బందులు**

**పర్యవేక్షణలేని ఉన్నతాధికారులు**

**నీరుగారిపోతున్న ప్రభుత్వ లక్ష్యాలు**

**ప్రభుత్వం నిర్వహణ ఖర్చులు ఇచ్చేలా చూడాలి : ఏఓ**



రైతువేదిక తలుపు విరగొట్టడంతో ఆకతాయలకు అడ్డాగా మారిన దృశ్యం

పెద్దేముల్, జనవరి 8. ప్రభాతవార్త: లక్షలు వెచ్చించి రైతులకు మేలు చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్న కొందరు అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పథకాలు నీరుగారిపోతున్నాయి. రైతులందరు ఒకేచోట సమావేశమై చర్చించుకునేందుకు ఆయా గ్రామాలలో ప్రభుత్వం రైతు వేదికలు నిర్మించిన కొందరి నిర్లక్షం కారణంగా నిరూపయోగంగా మారాయి. పెద్దేముల్ మండలంలోని పెద్దేముల్, గోపాల్‌పూర్, ఇందూరు. మంబాపూర్, తట్టెపల్లి, కందనెల్లి గ్రామాలలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో రైతువేదికలను నిర్మించారు. అయితే పాలకుల నిర్లక్షమో, అధికారుల నిర్లక్షమేమో కాని కొన్ని రైతు వేదికలు నిరూపయోగంగా మారాయి. అందుకు ఉదహరణగా పెద్దేముల్ మండలంలోని గోపాల్‌పూర్‌లో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో రూ. 22 లక్షలతో రైతువేదికను నిర్మించారు. రైతువేదికలో సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి (ఏఈఓ) రైతులకు అందుబాటులో వారి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం వారిని నియమించింది. అక్కడ పనిచేస్తున్న ఏఈఓ గత కొన్ని నెలలుగా సెలవుపై వెళ్ళడంతో రైతు వేదిక మూతపడింది. ఏఈఓ అందుబాటులో లేకపోవడంతో గోపాల్‌పూర్ క్లస్టర్ పరిధిలో ఉన్న రుద్రారం, నర్సాపూర్, నాగులపల్లి, తింసాన్‌పల్లి గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏదైన అవసరమైతే పెద్దేముల్‌లోని రైతువేదికలో ఉన్న ఏఓను లేదా ఏఈఓను సంప్రదించవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే గోపాల్‌పూర్ గ్రామానికి కూతవేటు దూరంలో నిర్మించిన రైతువేదిక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాంగా మారిందని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. రైతువేదికకు ఉన్న తలుపును కొందరు ఆకతాయిలు విరగొట్టి మద్యం సేవిస్తు జల్సాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇంత తతంగం జరుగుతున్న ఉన్నతాధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం దారుణమని పలువురు ఆరోపిస్తున్నారు. రైతులకు మేలు జరిగేందుకు లక్షలు వెచ్చించి రైతువేదికలు నిర్మించిన అవి నిరుపయోగంగా మారడంతో ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు రైతు వేదిక అడ్డాగా మారిందని వ్యవసాయ అధికారి పవన్ ప్రీతమ్‌ను వివరణ అడుగగా, రైతువేదిక తలుపులు విరగొట్టిన మాట వాస్తవమేనని, అందుకు అయ్యే మేయింటనెన్స్ ఖర్చులను ప్రభుత్వం మంజూరు చేసేలా చూడాలని ఇంతకు ముందే జిల్లా కలెక్టర్‌కు నివేదికను నివేదికను అందజేసామని అన్నారు.




# అనుమతులు గోరంత తవ్వకాలు కొండంత



సుద్ద మైనింగ్ చేస్తున్న వ్యాపారులు



ప్రభుత్వ భూమిలో ఆరబోసిన సుద్ద నిక్షేపాలు

**బ్లాస్టింగ్‌లతో బెంబేలెత్తుతున్న జనం**

**చోద్యం చూస్తున్న అధికారులు**

**తూతూ మంత్రంగా తనిఖీలు**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో చక్రం తిప్పిన మైనింగ్ మాఫియా**

**ఎన్నికల అనంతరం మైనింగ్ అక్రమాలను బయటపెడుతున్న స్థానిక నాయకులు**

**వికారాబాద్/ధారూరు, జనవరి 8, ప్రభాతవార్త :** మైనింగ్ వ్యాపారులు మాఫియాను తలపిస్తున్నారు. ఎక్కడ పడితే అక్కడ మైనింగ్ చేస్తూ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. అనుమతులు గోరంత తీసుకుని..కొండంతలు తవ్వకాలు జరుపుతున్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో అత్యధికంగా ఎర్ర మట్టి, సుద్ద మైనింగ్‌లు జరుగుతుంటాయి. ధారూరు మండల పరిధిలో అత్యధికంగా సుద్ద మైనింగ్ వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. వర్షా కాలం సీజన్‌లో మాత్రమే ఈ సుద్ద వ్యాపారం స్థబ్దతగా ఉంటుంది. మిగిలిన కాలాల్లో మూడు పువ్వులు..ఆరు కాయలు అన్న చందంగా సుద్ద వ్యాపారం విరాజిల్లుతుంది. కొందరు వ్యాపారులు ప్రభుత్వ అనుమతులు తీసుకుని మైనింగ్ చేస్తుండగా, మరికొందరు అనుమతులు లేకుండానే మైనింగ్ చేస్తుంటారు. ఏళ్ళ తరబడి మైనింగ్ వ్యాపారంలో ఆరితేరడంతో సంబంధిత శాఖ అధికారుల చేతులు తడుపుతూ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ధారూరు మండల పరిధిలోని కొండాపూర్‌ఖుర్దు, తరిగోపుల, నాగసన్‌పల్లి రెవెన్యూ పరిధిలోని 384 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిలో నిబంధనలకు విరుద్ధంగా సుద్ద తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**-అనుమతులు పట్టాభూమిలో..తవ్వకాలు ప్రభుత్వ భూమిలో..**

ధారూరు మండల పరిధిలోని తరిగోపుల రెవెన్యూ పరిధిలో 12 మందికి, నాగసన్‌పల్లిలో ఇద్దరికి, అల్లీపూర్‌లో ఒకరికి మైనింగ్ వ్యాపారులకు సంబంధిత శాఖ అనుమతులు ఇవ్వడం జరిగింది. 384 సర్వే నెంబరులోని ప్రభుత్వ భూమిలో దాదాపు 30 ఎకరాల్లో సుద్ద తవ్వకాలు నిబంధనలకు విరుద్ధంగా తవ్వుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ సర్వే నెంబరులో దాదాపు 200 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో 100 ఎకరాలు మాజీ సైనికులకు పంపిణీ చేయగా, మిగత భూమిలో అసైన్డ్ పట్టాలను నిరుపేద రైతులకు గతంలో ఇవ్వడం జరిగింది. దీనికి ఆనుకుని పట్టాభూములు ఉండటంతో..మైనింగ్ వ్యాపారులు పట్టా భూమిలో మైనింగ్ చేసేందుకు అనుమతులు తీసుకుని, పక్కనే ఉన్న అసైన్డ్ పట్టా పొందిన రైతుల పొలాల్లో సైతం సుద్ద తవ్వకాలు జరుపుతున్నట్లు పలువురు స్థానికులు పేర్కొంటున్నారు. సంబంధిత రైతులకు ఎంతో కొంత డబ్బులు ఇచ్చి పెద్ద ఎత్తున తవ్వకాలు జరిపి కోట్లు గడిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.



నిల్వ ఉంచిన సుద్ద నిక్షేపాలు

**-రాజకీయాల్లో తలదూర్చిన మైనింగ్ వ్యాపారులు..**

ఏళ్ల తరబడి ఇదే ప్రాంతంలో సుద్ద మైనింగ్ వ్యాపారం చేస్తున్న కొందరు బడా వ్యాపారులు గడిచిన సర్పంచ్ ఎన్నికల్లో తలదూర్చినట్లు తెలిసింది. వారి అక్రమ వ్యాపారానికి అనుకూలంగా ఉన్న వారిని గెలిపించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారని, ఆర్థికంగా సైతం వారికి మద్దతుగా నిలిచినట్లు పలువురు స్థానిక నాయకులు పేర్కొంటున్నారు. అయితే వారు ఊహించిన విధంగా కాకుండా ప్రత్యర్థులు గెలుపొందడంతో వారి అక్రమాలు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి. ఈ అక్రమ మైనింగ్‌కు సంబంధించి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా..అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేసి మమః అనిపించుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వ్యాపారులు వ్యాపారం చేసుకోకుండా..రాజకీయాల్లో తలదూర్చడంతోనే వారి అక్రమాల పుట్టలు బయల్పడుతున్నాయని స్థానిక నాయకులు పేర్కొంటున్నారు.

**-బ్లాస్టింగ్‌లతో బెంబేలు...**

అనుమతి పొందిన భూమిలో సుద్ద మైనింగ్ చేసే వ్యాపారులు మొదటగా వారికి కెటాయించిన భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసుకోవాలి. తదనంతరం మైనింగ్ స్థలంలో మైనింగ్ కు సంబంధించిన బోర్డు ఏర్పాటు చేయాలి. లీజు గడువు తేదీ, విస్తీర్ణం, ఎంత లోతు మేర నిక్షేపాలను తవ్వుకోవాలి అనే అంశాలను ప్రదర్శించే బోర్డును ఏర్పాటు చేసుకోవాలి. మైనింగ్ కు కెటాయించిన భూమి విస్తీర్ణం మేరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి.

అంతేకాకుండా క్వారీ దగ్గరలోనే తూకం యంత్రాలు(ధర్మ కాంటాలు) ఏర్పాటు చేసుకోవాలి. సుద్ద నిక్షేపాలను యంత్రాల సహాయంతోనే తవ్వుకోవాల్సి ఉంటుంది తప్ప బ్లాస్టింగ్ వంటివి చేయరాదు. కానీ ఈ వ్యాపారులు వారంలో ఒకటి..రెండు సార్లు బ్లాస్టింగ్‌లు చేస్తున్నారు. దీంతో చుట్టూర ఉన్న బోరు బావుల్లో మట్టి కూలి భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, రబీ సీజన్‌కు నీటి ఎద్దడి తలెత్తి పంటలు పండించుకోలేకపోతున్నామని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మైనింగ్ లోడ్‌తో వెళ్ళే లారీలు సైతం అధిక లోడ్ వేసుకుని వెళ్తున్నాయని, దారిపొడుగున ఉన్న పంట పొలాలకు లారీల దుమ్ము కారణంగా పంటలు పండటం లేదని పలువురు రైతులు పేర్కొంటున్నారు. రాయల్టీలు సైతం అన్ని వాహనాలకు తీసుకోవడం లేదని పలువురు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ విషయం సంబంధిత అధికారులకు తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైన సంబంధిత శాఖ అధికారులు స్పంధించి నిబంధనలు అతిక్రమించే మైనింగ్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

# షాద్‌నగర్‌కు ప్రగతి కాంతులు

**రూ. 40.50 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ఎన్నికలను తలపించిన కాంగ్రెస్ కార్యకర్తల సందడి**

**షాద్‌నగర్ వార్డుల్లో ఎమ్మెల్యే బైక్ ర్యాలీ**



బుల్లెట్ బండిపై వెళుతున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, జనవరి 8, ప్రభాతవార్త :** ఎన్నికలు వచ్చినట్లు.. పండగ వాతావరణాన్ని తెచ్చినట్లు.. మున్సిపాలిటీలో ఎక్కడ చూసినా సందడి.. మూడు రంగుల జెండా పట్టి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంట నేతలు, కార్యకర్తలు తండోపతండాలుగా కదలి రాగా పలు వార్డుల్లో ప్రగతి పనులు ప్రారంభమయ్యాయి. ఆయా పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. మొత్తం 40.50 కోట్ల రూపాయలు ప్రభుత్వం వివిధ అభివృద్ధి పనులకు మంజూరు చేయగా

మిగతా 2లో

## బిఆర్‌ఎస్‌ది రాజకీయ వ్యభిచారం : ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, జనవరి 8, ప్రభాతవార్త :** బిఆర్‌ఎస్ నాయకులు తమ మాటలతో, చేతలతో రాష్ట్రంలో ప్రజలు రాజకీయాలను అసహ్యించుకునే తరహాలో దిగజారి వ్యవహరిస్తున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమ పార్టీ అని రంగంలోకి వచ్చి ఉద్యోగులు, కార్మికులు, జర్నలిస్టులు, విద్యార్థులు, సబండ వర్గాలందరినీ కలుపుకొని ఉద్యమం చేసి అధికారంలోకి వచ్చాక అదంతా తమ ఘనకార్యమని ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. కేవలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశించిన పదవి ఇవ్వలేదన్న కోపంతో బయటికి వచ్చి తెలంగాణ ప్రజల సెంటిమెంటును తన రాజకీయాల కోసం వాడుకున్నాడని ఆరోపించారు. తీరా అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను మరిచిపోయి వాళ్ళ కుటుంబమే పదవులను అనుభవిస్తూ కాలక్షేపం చేసిందని, ఉద్యోగాలను, ప్రజా సమస్యలను, ప్రాజెక్టులను పూర్తిగా నిరక్ష ్యం చేసిందని ఆరోపించారు. శ్రీకాంతాచారి, కిష్టయ్య, యాదిరెడ్డి లాంటి ఎందరో ప్రాణ త్యాగాలు చేస్తే తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు. కానీ అలాంటి కుటుంబాలను మరచిపోయి ఒకే కుటుంబం పదవులను అనుభవించిందని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న లక్ష ్యంతో తమకు నష్టం జరుగుతుందని తెలిసిన సోనియాగాంధీ అడుగు వెనక్కి వేయకుండా తెలంగాణ ఇచ్చారని, తెలంగా దూరంగా

మిగతా 2లో



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

## పాల బ్రాంచ్ ఇన్‌చార్జిపై దాడి

**కీసర, జనవరి 8, ప్రభాతవార్త :** కీసరలో గురువారం తెల్లవారు జామున కొండపాక శ్రీనివాస్‌పై కిరణ్ అలియాస్ పవన్‌కల్యాణ్ అనే వ్యక్తి తల్వార్‌తో దాడి చేసి తీవ్రంగ గాయపర్చారు. ఈ విషయం కీసరలో సంచలనంగా మారింది. గురువారం ఉదయం 5 గంటలకు ఈ సంఘటన జరిగింది. కీసర పోలీసుల కథనం ప్రకారం కీసరలోని దొడ్ల పాల బ్రాంచ్‌కు ఇన్‌చార్జి కొండపాక శ్రీనివాస్, ఆయన ఉద్యోగులు చేరుకున్నారు. అదే సమయంలో పాలవ్యాపారి కిరణ్ అలియాస్ పవన్‌కల్యాణ్ విచ్చేశారు. ఆ వెంటనే పాల బ్రాంచ్ ఇన్‌చార్జి కొండపాక శ్రీనివాస్‌తో ఉద్యోగులతో కిరణ్ అలియాస్ పవన్‌కల్యాణ్ వాగ్వివాదానికి దిగినట్లు పోలీసులు తెలిపారు. దొడ్ల పాల బ్రాంచ్ వద్దకు కావాలని ముందుగా తనతో తెచ్చుకున్న తల్వార్‌ను తన వాహనం నుంచి తీసి విచక్షణ రహితంగ కొండపాక శ్రీనివాస్‌పై కిరణ్ దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో కొండపాక శ్రీనివాస్ తీవ్రగాయాలకు గురైనట్లు, చికిత్స నిమిత్తం నగరంలోని యశోద హాస్పిటల్‌కు తరలించటం జరిగిందన్నారు. ఈ సంఘటనపై నిందితుడు కిరణ్ అలియాస్ పవన్‌కల్యాణ్‌పై కేసు నమోదు చేసినట్లు కీసర సిఐ అర్కపల్లి ఆంజనేయులు తెలిపారు. ఈ సంఘటనపై కీసర పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే పాలవ్యాపారంలో బకాయిల విషయంపై ఇరువురి మధ్య వాగ్వివాదం జరిగి దాడి వరకు చేరినట్లు స్పష్టం అవుతుంది. పాలవ్యాపారి కిరణ్ తల్వార్‌తో ఇన్‌చార్జి కొండపాక శ్రీనివాస్‌పై దాడిచేయటం కీసర మండల కేంద్రంలో చర్చనీయాంశంగ మారింది.



టిపిసిసి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్

## స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించాం

### డిసిసి అధ్యక్షులుగా వజ్రేశ్‌యాదవ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 8, ప్రభాతవార్త :** టిపిసిసి విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ పాల్గొన్నారు. గురువారం నగరంలోని గాంధీభవన్‌లో జరిగిన టిపిసిసి విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంకు డిసిసి అధ్యక్షులుగా వజ్రేశ్‌యాదవ్ పాల్గొన్నారు. అయితే ఈ సమావేశానికి విచ్చేసిన సిఎం రేవంత్‌రెడ్డి, టిపిసిసి వ్యవహారాల రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు స్వాగతం పలుకుతూ వారితో పాటు చేరుకుని ఈ సమావేశంలో వజ్రేశ్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగ టిపిసిసి,డిసిసి కమిటీల బలోపేతం, రానున్న మున్సిపల్, కార్పొరేషన్, ఎంపిటిసి,జడ్పీటిసి ఎన్నికలపై విస్తృతంగ చర్చించినట్లు డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో వారితో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, పలువురు పాల్గొనటం జరిగిందని ఆయన వివరించారు. ఇక మేడ్చల్ జిల్లాలో త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికలపైనే ప్రదాన దృష్టి కేంద్రీకరించటంతో పాటు డిసిసి కమిటీ ఏర్పాటు, జిల్లాలో పార్టీ బలోపేతంపై దృష్టి సారించనున్నట్లు వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు.

## తూంకుంట-శామీర్‌పేట డివిజన్‌గా పేరు మార్చాలి

**శామీర్‌పేట, జనవరి 8, ప్రభాతవార్త :** ఇటీవలనే జిహెచ్ఎంసి శామీర్‌పేట-300 డివిజన్‌గా ఏర్పాటు చేసినందున దాన్ని తూంకుంట-శామీర్‌పేట డివిజన్‌గా పేరు మార్చాలని కోరుతూ తూంకుంట గ్రామ బిజెపి నాయకులు పలువురు జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణంను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.



జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న తూంకుంట గ్రామ బిజెపి నాయకులు

గురువారం శామీర్‌పేట మండలంలోని తూంకుంట గ్రామం నుంచి నగరంలోని జిహెచ్ఎంసి కార్యాలయంకు వెళ్లి జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణంను కలిసి బిజెపి నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. అయితే ముందుగా తూంకుంట సర్కిల్‌గా, సికింద్రాబాద్ జోన్‌గ గుర్తించారని ఆ తరువాత మళ్లీ జిహెచ్ఎంసి డివిజన్ల తుది జాబితా ఖరారు ప్రక్రియలో జిహెచ్ఎంసి శామీర్‌పేట-300 డివిజన్‌గా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. అయితే గత ఐదేళ్ల పాటు తూంకుంట మున్సిపాల్టీగా కొనసాగిందని తూంకుంట డివిజన్‌గా చేయకుండ శామీర్‌పేట డివిజన్‌గా పేరు మార్చారని వారు అన్నారు. ఇకనైనా జిహెచ్ఎంసి తూంకుంట-శామీర్‌పేట డివిజన్‌గా పేరు మార్చాలని కలిసి కోరటం జరిగిందని తూంకుంట గ్రామ బిజెపి నాయకులు టి.రవీందర్‌గౌడ్, కె.సుభాష్‌గౌడ్, అర్జున్‌లు తెలిపారు.



ఘట్‌కేసర్ సర్కిల్ డిసికి వినతిపత్రాన్ని అందజేసిన నాగారం టిడిపి నాయకులు

## నాగారంను రెండు డివిజన్లుగా మార్చాలి

**ఘట్‌కేసర్, జనవరి 8, ప్రభాతవార్త :** ఘట్‌కేసర్ సర్కిల్ సర్కిల్ పరిధిలో ఉన్న నాగారం డివిజన్‌ను రెండు డివిజన్లుగా విభజిస్తూ చేయాలని ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణిరెడ్డిని నాగారం టిడిపి నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. గురువారం నాగారం డివిజన్ నుంచి ఘట్‌కేసర్ సర్కిల్ కార్యాలయంకు వెళ్లి డిసికి టిడిపి నాయకులు,కార్యకర్తలు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వారు నాయకులు శ్రీకనకదుర్గ ఆలయం కమిటీ మెంబర్ (విజయవాడ) తాళికోట హరికృష్ణ, నాగారం ఉమాశంకర్‌గౌడ్, బ్రహ్మంచౌదరి, కోటేశ్వరరావు, ఎన్.కృష్ణారావు, రంగారావు, పి.వెంకటేశ్‌గౌడ్, జి.అంజనేయులు, సుబ్బారావు, ఎ.అంజనేయులు, ఘట్‌కేసర్ ముఖ్య నాయకులు వి.సంజీవగౌడ్, టి.మహేశ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ది రాజకీయ వ్యభిచారం

(మొదటిపేజీ తరువాయి)

ఉంటానని మాట ఇచ్చిన కేసీఆర్ ఆ మాట తప్పి పదవుల కోసం పాకులాడాడని అన్నారు. అలాంటి వ్యక్తి తనను తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకోవడం, బీఆర్ఎస్ నాయకులు భజన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. స్వపక్షంలోనే వ్యతిరేకత ఎదురు అయిన్నప్పటికీ కాంగ్రెస్ వెనకడుగు వేయకుండా తెలంగాణ ఇచ్చిందని గుర్తు చేశారు. అవన్నీ మర్చిపోయి ఇప్పుడు రాజకీయ వ్యభిచారానికి బీఆర్ఎస్ దిగజారింది అన్నారు. సమావేశంలో స్థానిక ఉద్యమ కారులు మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, ఎమ్మె సత్తయ్య, మంగులాల్ నాయక్, జంగారి రవి, జంగారి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులను ఆదుకుంటాం

### మూడుచింతలపల్లి మాజీ ఉప సర్పంచి వెంకటరమణారెడ్డి

### ఐదుగురి ఇళ్లను దత్తత తీసుకోనున్నట్లు ప్రకటన

**శామీర్‌పేట, జనవరి 8, ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల లబ్ధిదారులను ఆర్థికంగ ఆదుకుంటామని, త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని మూడుచింతలపల్లి మాజీ ఉపసర్పంచు, మున్సిపల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరమణరెడి సూచించారు. గురువారం మూడు చింతలపల్లి (మున్సిపల్) గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు మంజూరు పొందిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. లబ్ధిదారులు మహంకాళి అంజనేయులుచారి, జయలక్ష్మికి మంజూరు కాగా ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగ మాజీ ఉప సర్పంచ్ వంగ వెంకటరమణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మంజూరు పొందిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని, తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. మూడుచింతలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మంజూరు ఉన్న వారిలో కొందరు ఇంత వరకు పనులు ప్రారంభించలేరని నా దృష్టికి వచ్చినట్లు, స్వయంగా లబ్ధిదారులతో మాట్లాడి పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగి తెలుసు కున్నట్లు తెలిపారు. అయితే లబ్ధిదారులు పలువురు ఆర్థిక ఇబ్బందులతో ఇంటి



ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో పాల్గొన్న మూడుచింతలపల్లి మాజీ ఉప సర్పంచి వెంకటరమణారెడ్డి

నిర్మాణ పనులు ప్రారంభించలేదని, ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేస్తే పనులను ప్రారంభిస్తామని తెలుపటం జరిగింది. దీనికి స్పందించిన వెంకటరమణారెడ్డి గ్రామంలో ఐదు ఇందిరమ్మ ఇండ్లను దత్తత తీసుకుని ఇంటికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించి పనులు ప్రారంభించటానికి ముందుకు రావటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రాజేంద్రప్రసాద్‌గౌడ్, వేణుగోపాల్‌రావు, కాంగ్రెస్ నాయకులు సదాశివరెడ్డి, జెర్రిపోతుల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌కు ప్రగతి కాంతులు

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా గురువారం మొత్తం 11 కోట్ల రూపాయలతో పనులు ఆయా కాలనీలలో పనులు ప్రారంభించారు. ప్రభుత్వం టీడీఎస్ 18 కోట్లు, సిడిఎంఎ 3 కోట్లు, యూఐడీఎఫ్ నిధులు, మూడు కోట్లు సీఎం నిధులు, 75 లక్షలు టీయూ ఎఫ్ ఐ డి సి నిధులు ఉన్నాయి. ఆయా నిధులతో పట్టణంలోని తొమ్మిదవ వార్డులో రూ.3.04 కోట్లతో రెండు సిసి రోడ్లు, భగీరథ కాలనీ పార్కు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అదేవిధంగా 26వ వార్డులో రూ.46.41 లక్షలతో సిసి రోడ్డు పనులను, అదేవిధంగా 25 లక్షలతో పార్కు పనులను ప్రారంభించారు. 19వ వార్డులో రూ.22.95 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించగా, 27 వార్డులో 69.70 లక్షలతో మరో సిసి రోడ్డును ప్రారంభించారు. ఇక 15వ వార్డులో చాలా కాలంగా అర్ధాంతరంగా నిలిచి పోయిన కమ్యూనిటీ భవనానికి ప్రత్యేకంగా 18 లక్షలు కేటాయించి నిర్మాణం పనులను మొదలు పెట్టారు. 12 వ వారర్ లోను రూ.25.76 లక్షలతో సిసి రోడ్డు పనులను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావడంతో కాలనీలలో పండగ వాతావరణం నెలకొ నడం విశేషం. సర్వాంగ సుందరంగా షాద్ నగర్.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్ నగర్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే తన ముందున్న లక్ష్యం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం పట్టణంలో వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డుల వారీగా వివిధ అభివృద్ధి పనులు చిత్తశుద్ధితో చేపడుతున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వాన్ని నిరక్ష్యం వల్ల పురపాలికలో పలు వార్డులు సమ స్యల వలయంలో అల్లాడుతున్నాయని, నాసిరకం రహదారులు నిర్మించి కాలనీలలో ఇబ్బందులు సృష్టించారని వెల్లడించారు. పురపాలికలు అనుకున్న అభివృద్ధి సాధించడానికి అవసరమైన నిధులను క్రమమైన విధానంలో తీసుకొస్తున్నానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రతి వార్డుకు అవసరం మేరకు నిధులు తెచ్చి వార్డులను తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మజు మున్సిపల్ చైర్మన్ విశ్వం, రఘునాయక్, జుమ్మద్ ఖాన్, ఇబ్రహీం, అగునూరు బస్వం, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. షాద్ నగర్ లో భారీ ర్యాలీ షాద్ నగర్ పట్టణంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక మైనార్టీ నేత జుమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువత వందలాదిగా బైక్ ర్యాలీ చేపట్ట డంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బైక్ పై ఆయా వార్డుల్లో ప్రయాణించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.

### ఎమ్మెల్యేకు ఉద్యమకారుల కృతజ్ఞతలు

తెలంగాణ ఉద్యమ కారులకు ఇళ్ళ స్థలలు ఇవ్వాలి అని మొన్న అసెంబ్లీలో మాట్లాడిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్ నగర్ తెలంగాణ ఉద్యమ కారులు కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి వెంకట్ రాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,నేతలు మేక గూడ పాండు రంగ రెడ్డి,గాదె సుధాకర్, జాంగారి రవి,ఎల్లోజి,జాంగారి నర్సింహులు, మేకల వెంకటేష్, రావుఫ్, రవి

# శబ్ద కాలుష్య నియంత్రణ తప్పకుండా పాటించాలి

-అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు
-నిబంధనలు విధిగా పాటించాలి
-ఇన్‌స్పెక్టర్ బాలస్వామి

**ఘట్‌కేసర్, జనవరి 8, ప్రభాతవార్త:** ఫంక్షన్‌హాళ్లలో నిర్వహించే కార్యక్రమాలకు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ బాలస్వామి స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫంక్షన్‌హాళ్లు, బ్యాంక్విట్ హాల్స్, డిజె నిర్వహకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఇన్‌స్పెక్టర్ బాలస్వామి మాట్లాడుతూ రాత్రి 10 గంటల తర్వాత శబ్ద కాలుష్య నియంత్రణ తప్పకుండా పాటించాలని, డిజెలకు అనుమతి లేదని, ప్రజలు, సంఘాలు పాల్గొనే కార్యక్రమాలు, సమావేశాలకు మందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. ఫంక్షన్‌హాలులో ప్రవేశం, బయటకు దారులను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, పార్కింగ్ కోసం స్థలాలు ఉండాలని, ఫంక్షన్‌హాలులో సిసి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ బాలస్వామి

ఇతరులకు ఇబ్బంది కల్గకుండా చూసుకోవాలని, పోలీసుల అనుమతి లేకుండా డ్రోన్ కెమెరాలు ఉపయోగించకూడదని, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా బాధ్యతాయుతంగా నిర్వాహకులు వ్యవహరించాలని సిఐ స్పష్టం చేశారు. ఈసమావేశంలో ఎస్ఐలు శేఖర్, రాఘవేందర్, హీనా తదితరులు పాల్గొన్నారు .

# రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించాలి

**ఆమనగల్లు ,జనవరి 8, ప్రభాత వార్త:** రోడ్డు నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా స్వీకరించి భద్రత ప్రమాణాలను పాటించాలని ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జ్ స్వరూప కాటమ్ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అనుసరించవలసిన నియమాలను అనుసరిస్తూ ప్రయాణాలు సాగించాలని ఆమె పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె న్యాయవాదులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే వారందరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. కారు నడిపే వారితో పాటు అందులో ప్రయాణించే వారు సైతం తమ సీటు బెల్టులను వేసుకోవాలన్నారు. జీబ్రా క్రాసింగ్స్ ఉన్నచోట్ల తమ వాహనాలను నెమ్మదిగా నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడపకూడదన్నారు. వాహనదారులు అంబులెన్స్ లకు తగిన దారి ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఆమనగల్లు రాజీవ్ చౌరస్తా లో వాల్ పోస్టర్లను ప్రదర్శిస్తున్న జడ్జి స్వరూప

ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకర్ యాదిలాల్, బార్ అసోసియేషన్ కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఏర్పుల రామకృష్ణ, కోశాధికారి కొప్పు కృష్ణ, గ్రంథాలయ సెక్రటరీ పసుపుల మల్లేష్, క్రీడా కార్యదర్శి ఏ శేఖర్మ, సీనియర్ న్యాయవాదులు మల్లేష్, మధు గౌడ్జ, జగన్ గౌడ్, శివ శంకర్, శ్రీనివాస్, శ్రీశైలం, స్థానిక ఎస్సై వెంకటేష్, జూనియర్ కోర్టు సూపరింటెండెంట్ మురళీకృష్ణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్, కోర్టు సిబ్బంది శివ, ఉమామహేశ్వర్, రవి కిరణ్, మల్లేష్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ సీనియర్లకు అవకాశం కల్పించాలి

**ఘట్‌కేసర్, జనవరి 8, ప్రభాతవార్త:** నామినేటెడ్ పదవుల నియామకంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌లకు అవకాశం కల్పించాలని సీనియర్ నాయకులు బొక్క సత్తిరెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌లో ఆయన మాట్లాడుతూ గట్టుమైసమ్మ దేవాలయం ధర్మకర్తల మండలి నియామకంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్లకు అవకాశం ఇవ్వాలన్నారు. గత 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్‌పార్టీలో ఉంటూ పార్టీకి సేవలు అందిస్తున్న నాయకులను ఎంపిక చేసి దేవాదాయశాఖకు పేర్లు పంపించాలని ఆయన కోరారు.

స్వార్థ రాజకీయాలు చేస్తూ పదవుల కోసం ప్రభుత్వాలు మారినపుడు పార్టీలు మారుతున్న నాయకులకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వకూడదని ఆయన సూచించారు. మేడ్చల్ జిల్లా కమిటీలో ఘట్‌కేసర్ నుంచి పార్టీ కోసం పనిచేసే సీనియర్ నాయకులకు అవకాశం ఇవ్వాలని కోరారు.

కాంగ్రెస్‌పార్టీ సీనియర్లను విస్మరించి కొత్తగా చేరిన నాయకులకు పదవులు కట్టబెడితే కింది స్థాయి క్యాడర్ నిరుత్సాహంతో పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేసే ఆస్కారముందని సత్తిరెడ్డి స్పష్టం చేశారు.



## ఎమ్మెల్యేకు సత్కారం

**షాద్‌నగర్, జనవరి 8, ప్రభాతవార్త :** షాద్‌నగర్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను పాత్రికేయులు శాలువాలతో సత్కరించారు. ఆయనకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఒకవేళ ప్రభుత్వం ఇవ్వకపోతే ఏం చేయాలో కూడా తనకు తెలుసని ఈ సందర్భంగా వెల్లడించారు. నియమావళి ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు తప్పనిసరిగా న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. సీనియర్ జర్నలిస్టులు ఎండి ఖాజాపాషా (కేపీ), లట్టుపల్లి మోహన్ రెడ్డి, కస్తూరి రంగనాథ్, సంజయ్ కుమార్, శరత్, శ్రీశైలం, భాస్కర్, జాకీర్, ధనరామ్ రమేష్, షకీల్, ఎస్పీ బాలు, జగన్, రాకేష్, నరసింహారెడ్డి, 6 టీవీ శ్రీను, ఇలియాజ్, సమీ, రియాజ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు లేబర్, ఈశ్రమ కార్డుల పంపిణీ

**అత్తాపూర్ జనవరి 8, ప్రభాతవార్త :** ఏఐటియుసి, తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాజేంద్రనగర్ మండలం సమితి ఆధ్వర్యంలో లేబర్ ,ఈ శ్రమ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సిపిఐ రాజేంద్రనగర్ మండలం కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన సిపిఐరాజేంద్రనగర్ కార్యాలయం ఎఆర్ దేవరాజ్ భవన్ లో నిర్వహించారు.ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ,సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి రాష్ట్ర నాయకులు పుస్తకాలు నర్సింగ్ రావు , బికెసి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్ హాజరై కార్మికులకు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...వివిధ లేబర్ అడ్డాలో లేబర్ కార్డు లేకుండా చాలా మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని భవన నిర్మాణ కార్మికులు అందరూ లేబర్ కార్డులు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మికులు ఎలా లబ్ధి పొందాలో వారు వివరించారు. అదేవిధంగా హలో కామ్రేడ్ చలో ఖమ్మం ఇంటికో మనిషి ఊరి కో బండి ఖమ్మం రండి జనవరి



18న ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జి ఆనంద్ గౌడ్ సిపిఐ రాజేందర్ నగర్ మండల సహాయ కార్యదర్శి షేక్ షఫీ మండల కౌన్సిల్ సభ్యులు జె సదానంద గౌడ్ సయ్యద్ కాజా సిహెచ్ నర్సిరెడ్డి సాబీర్ రాజేంద్రనగర్ మండల సిపిఐ కార్యాలయం కార్యదర్శి జి సత్యం భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే బిఆర్ఎస్ ధర్నాలు: ఇంద్రపాల్‌రెడ్డి ధ్వజం

**అత్తాపూర్, జనవరి 8, ప్రభాతవార్త :** బిజెపి ,బిఆర్ఎస్ ఒక్కటై ప్రభుత్వాన్ని కావాలని బదనాం చేసేందుకే పోటాపోటీగా ధర్నాలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఇంద్రపాల్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన మాట్లా దుతూ.....ఆరంఘర్ చౌరస్తాలో బిజెపి, బిఆర్ ఎస్‌లు ధర్నాలు చేస్తూ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని అన్నారు.కార్తిక్ రెడ్డి నియోజకవర్గం ప్రజలకు రెండు విషయాలు చెప్పాల్సిన అవసరం ఉందని 2019 వరకు కాంగ్రెస్ పార్టీలో ఎన్నో మంత్రి పదవిలు పొందిన తర్వాత కాంగ్రెస్ అధికారం కోల్పోయిన తక్షణమే బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి మంత్రి తెచ్చుకున్నారని ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలనలో భాగంగా సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ కమిషనరేట్‌లను విభజించి బిఆర్ఎస్ ప్రభుత్వం కాద అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన ముందుకు తీసుకపోవాలని ఉద్దేశ్యంతో 300 డివిజన్‌లుగా విభజించి పలు జోన్లను ఏర్పాటు చేసి ప్రజలకు మేలు చేసేవిధంగా ముందుకు పోతున్నారని బిఆర్ఎస్ ద్వంద వైఖరితో బిజెపితో పోతు పెట్టుకోవాలని బిఆర్ఎస్‌కు ఉనికి లేదు కాబట్టి బిజెపి గెలుపుకు కృషి చేయాలని చూస్తుందని అన్నారు. హైదరాబాద్ మన తెలంగాణలో భాగం కాదా..హైదరాబాద్ వద్దు... సైబరాబాద్ ముద్దు అంటున్నారు. ఏ ముఖం పెట్టు కొని అంటున్నారని ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం బిఆర్ఎస్ ఉనికి కాపాడుకోవడానికి ప్రజల దగ్గరకు వెళ్లేందుకు కారణాలు లేకపోవడంతో ఈ సాకుతో వెళ్తున్నారని పేర్కొన్నారు.

## స్వపక్షంలో విపక్షమా?

(మొదటిపేజీ తరువాయి)

కార్యకర్తలు డిమాండ్ చేశారు. రఘుమారెడ్డి ఏ నిర్ణయం తీసుకున్న తాము దానికి పూర్తిగా మద్దతిస్తామని మండలంలోని కాంగ్రెస్ నాయకులు ఏకాభిప్రాయానికి వచ్చారు. గ్రామాల్లో మహిళా సమాఖ్య లీడర్లు టిఆర్ఎస్ పార్టీకి పనిచేస్తున్నారని మరి కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, రేషన్‌డీలర్లు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ నాయకులు సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తీగల అనితాహరినాధ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.మల్లేశ్‌యాదవ్, కూన యాదయ్య, కె.రాఖేష్‌రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ యాదయ్య, అవుల యాదయ్య, యాదగిరిగౌడ్, కాకి ఈశ్వర్‌ముదిరాజ్, నేనావత్ రాజునాయక్, ప్రశాంత్‌రెడ్డి , కరుణాకర్‌రెడ్డి, మురళిదర్‌రెడ్డి, నర్సింహ్మాయాదవ్, రమేశ్, నర్సింహ్మాగౌడ్, దశరథ, బాల్‌రాజు, నందిగామ నర్సింహ్మా, ప్రవీణ్, లాజర్, బిక్షపతి, జావీద్, గోపాల్‌నాయక్, దేవేందర్‌నాయక్, పాండునాయక్, అందయ్య నాయక్, రవినాయక్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

### త్వరలో కొత్త అధ్యక్షుని ఎంపిక

మహేశ్వరం మండలానికి కొత్త అధ్యక్షునిగా ఎంపిక చేయడానికి మహేశ్వరం మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమావేశమై కొత్త అధ్యక్షుని కోసం ఆయా గ్రామాల నుంచి అధ్యక్షుని కోసం పోటీలో ఉండడానికి 18 మంది ముందుకు వచ్చారు. 18 మందిలో కొంతమంది మండల కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాధాన్యత కలిగిన పోస్టులు ఇస్తామని చెప్పడంతో కొంతమంది రంగంలో నుండి తప్పుకున్నారు. చివరకు ఆరుగురు రంగంలో ఉండడంతో వారి పేర్లను స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కెఎల్ఆర్‌కు పంపించారు. కొత్త అధ్యక్షుని ఎంపిక సంక్రాంతి తర్వాతా కెఎల్ఆర్ ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.



మంత్రి అజారుద్దీన్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న మైనార్టీ నాయకులు

## 15న హజరత్ జహంగీర్ పీర్ దర్గా ఉత్సవం

**షాద్‌నగర్, జనవరి 8, ప్రభాతవార్త :** తెలంగాణలో కుల మతాలకు అతీతంగా విరాజిల్లుతున్న పరమ పవిత్ర పుణ్యక్షేత్రం హజరత్ జహంగీర్ పీర్ దర్గా వార్షిక ఉత్సవాలకు హాజరుకావాలని స్థానికులు మైనార్టీ సంక్షేమ, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్ ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. జనవరి నెల 15వ తేదీనాడు హజరత్ జహంగీర్ పేరు దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా గంధోత్సవం కార్యక్రమానికి ప్రత్యేకంగా హాజరుకావాలని మంత్రి అజారుద్దీన్ ను దర్గాకు చెందిన సయ్యద్ హబీబ్, మొహమ్మద్ హమిత్, సయ్యద్ జహంగీర్ లు కోరారు. ప్రతియటా పెద్ద ఎత్తున నిర్వహించే హజరత్ జహంగీర్ పీర్ దర్గా వార్షిక ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమానికి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా హాజరుకావాలని కోరారు. బాబా ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా వారిని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో విశిష్టాత్మకంగా రూపొందించే ఈ వేడుకలకు తప్పకుండా హాజరుకావాలని మంత్రిని కోరినట్లు సయ్యద్ హబీబ్ మీడియా తెలిపారు.



## సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

**షాద్‌నగర్, జనవరి 8, ప్రభాతవార్త :** అందరికీ ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని, ఒక గొప్ప సంకల్పంతో సీఎం సహాయ నిధి చెక్కులను అనారోగ్యంతో బాధపడే వారికి అందిస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను గురువారం ఆయన అందజేశారు. కొందుర్గు మండలానికి సంబంధించి 30 మంది లబ్ధిదారులకు రూ.3.61 లక్షలు, ఫరూక్ నగర్ మండలానికి సంబంధించి 68 మంది లబ్ధిదారులకు 27.35 లక్షలు, షాద్ నగర్ పట్టణ పరిధిలో 48 మంది లబ్ధిదారులకు 20.01 లక్షలు, జిల్లేడు చౌదరిగుడా మండలంలో 29 మంది లబ్ధిదారులకు 9.46 లక్షలు ఇతరత్రా ఆరు మంది లబ్ధిదారులకు 2.59 లక్షలు కలిపి మొత్తం 63.02.500 లక్షల విలువైన చెక్కులను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు తమ ఆరోగ్య సమస్యలకు సంబంధించి కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునేందుకు ప్రభుత్వం ఈ సహాయాన్ని చెక్కులను అందిస్తుందని వెల్లడించారు. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ చెక్కులను చిలకమర్రి సర్పంచ్ రవీందర్ రెడ్డి, అదేవిధంగా పట్టణంలోని 18 వ వార్డులో తంగేళ్లపల్లి శంకర్ జమాల్పూర్ చందూలాల్ కత్తి చంద్రశేఖర అప్ప నవీన్ రెడ్డి రేవల్లి పండరినాథ్ కొప్పు ప్రేమలత పట్లవత్ సువర్ణ తదితరులు చెక్కులు అందుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, కొంకళ్ల చెన్నయ్య, రఘునాయక్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



## లండన్ చదువులకు షాద్ నగర్ విద్యార్థిని

### ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు

**షాద్‌నగర్, జనవరి 8, ప్రభాతవార్త :** షాద్ నగర్ టిఎన్జిఓ మాజీ నాయకులు, ఆర్ఐ మధురాపురం వెంకట్ రెడ్డి కూతురు చైత్రారెడ్డి విదేశీ చదువుల కోసం లండన్ వెళ్తున్నారు. ఈ సందర్భంగా పలువురు చైత్రారెడ్డికి శుభాభినందనలు తెలుపుతూ ఆశీర్వదించారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చైత్రకు విదేశీ చదువులు బాగా చదువుకోవాలని మంచి పేరు తీసుకురావాలని కోరారు. కష్టపడి చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు చేతులను సత్కరించి వేద పండితుడి చేత ఆశీర్వదించారు. ఆయనతోపాటు టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు లట్టుపల్లి మోహన్ రెడ్డి, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సీనియర్ జర్నలిస్టు ఎండి ఖాజాపాషా (కెపి) చేతులకు సన్మానించి స్వీట్లు తినిపించారు. విదేశీ విద్య కోసం లండన్ వెళ్తున్న చైత్రారెడ్డి చదువుల్లో బాగా రాణించాలని కష్టపడి చదవాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బంధువులు సన్నిహితులు మిత్రులు పెద్ద ఎత్తున చైత్ర రెడ్డిని ఆశీర్వదించారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ మాజీ ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి పుల్లారెడ్డి అమర్నాథ్ రెడ్డి తదితరులు చరిత్రకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆదర్శ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దండి

**ఆమనగల్లు,జనవరి 8, ప్రభాతవార్త:** కొత్తగా ఎన్నికైన నగ్రామపంచాయితీల సర్పంచులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజా విశ్వాసాలకు అనుగుణంగా పాలన అందించాలని ఆమనగల్లు ఎంపిడిఒ కుసుమ మాధురి అన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలు కల్పనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆమె సూచించారు. ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామ పంచాయతీలో గురువారం ఎంపిడిఒ పర్యటించారు. గ్రామసర్పంచ్ వర్త్యావత్ శ్రీనునాయక్‌తో కలిసి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామాభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు, ఇతర అంశాలపై చర్చించారు. పంచాయతీ పరిధిలోని పెద్దతండాలో బోర్ మోటార్, మంచినీటి పైప్‌లైన్ పనులు , 70 వీధి దీపాల కొనుగోలు,అమరిక, మైనర్ ఇరిగేషన్ బోర్‌సర్వే, నూతన గ్రామపంచాయతీ కార్యాలయంలో ఫర్నిచర్,మరమ్మత్తుల పనులు ,నర్సరీ నిర్వహణలో ఎంపిడిఒ సర్పంచ్ శ్రీను నాయక్‌కు పలు సూచనలు అందజేశారు.ప్రజా సేవకు సర్పంచ్ బాధ్యత ఎంతో విలువైనదని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాల మల్లేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లాలు వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


ఎంపిడిఒ కుసుమ మాధురి, సర్పంచ్ శ్రీను నాయక్


స్పోర్ట్స్‌దుస్తులను అందజేస్తున్న దోనాధుల కుమార్

## విద్యార్థులకు ఉప్పల ట్రస్ట్ స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ

**ఆమనగల్లు, జనవరి 8, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం పోలేపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ స్పోర్ట్స్ డ్రెస్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. ట్రస్టు వ్యవస్థాపక చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సమకూర్చిన స్పోర్ట్స్ డ్రెస్‌లను పాఠశాల ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పోలేపల్లి గ్రామ మాజీ ఎం దోనాదుల కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఒకటవ తరగతి విద్యార్థుల నుండి ఏడో తరగతి విద్యార్థుల వరకు యూనిఫామ్ దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా బోనాల కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల వెంకటేష్ లక్షల రూపాయలను వెచ్చించి స్పోర్ట్స్ డ్రెస్‌లను నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు చదువుల పట్ల మక్కువ పెంచుకొని విశేష ప్రతిభతో ఉన్నత చదువులు చదవాలని దోనాదుల కుమార్ ఆకాంక్షి ంచారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంతుక వెంకటయ్య, తుమ్మల సత్యం యాదవ్, మాజీ సర్పంచ్ చుక్కమ్మ లాలయ, విద్యా కమిటీ చైర్మన్ యాదమ్మ, ప్రధానోపాధ్యాయులు సుభాష్, దోనాదుల రామకృష్ణ, కృష్ణ యాదవ్, భీమయ్య, ఒగ్గు లాలయ్య, తిరుపతయ్య గౌడ్, రాగి చంద్రయ్య, వరికుప్పల పర్వతాలు, జంతుక నాగయ్య, దో నాదుల చంద్రమోళి, ఒగ్గు వెంకటయ్య, తుమ్మల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు రూ.7 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఇబ్రహీంపట్నం, జనవరి 8, ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో నేడు సుమారు రూ.7.5 కోట్ల అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ముందుగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చౌరస్తాలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సిఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభిస్తారు. అనంతరం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన తర్వాత మున్సిపాలిటీలో సుమారు రూ.7.5కోట్ల వ్యాయంతో వివిధ వార్డుల్లో చేపట్టిన అండర్ డ్రైనేజీ, సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మౌలిక సదుపాయాల విస్తరణే లక్ష ్యంగా రహదారులు, డ్రైనేజీ, తాగునీటి తదితర పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. అభివృద్ధి ప్రజలకు కనిపించేలా ఉండాలని, పనులు నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## కెసిఆర్‌పై పాడిన పాటను రిలీజ్ చేసిన కెటిఆర్

**నందిగామ, జనవరి 8, ప్రభాతవార్త :** నందిగామ మండలం రంగాపూర్ గ్రామపంచాయతీ సల్వేంద్రి గూడకు చెందిన పలపురాజు తాను స్వయంగా రాసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై పాడిన పాటను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం రిలీజ్ చేశారు.సారు కేసీఆర్...నీ కారుకుంది జోరు.. కెసిఆర్ తెలంగాణ మలిదశ ఉద్యమ ప్రస్థానం, పదేళ్ల కాలంలో ప్రజలకు అందించిన అభివృద్ధి ,సంక్షేమ పథకాల ప్రయోజనాలపై పల్లపు రాజు పాడిన పాటను కెటిఆర్‌విని అభినందించారు.కేటీఆర్‌ను కలిసిన వారిన బిఆర్ఎస్ నాయకురాలు గడ్డం రాజ్యలక్ష్మి ్మ,గోవు రవికుమార్, తోట భాస్కర్,ఆవుల ఆంజనేయులు,గణేష్ ,పరశురాం తదితరులు ఉన్నారు.


పల్లపురాజును సన్మానిస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

## అండర్ డ్రైనేజీ మరమ్మతు పనులు చేపట్టిన వార్డ్ సభ్యులు అగ్గి ప్రసాద్

**నందిగామ, జనవరి 8, ప్రభాతవార్త:** నందిగామ మండల కేంద్రంలోని ఒకటో వార్డు లో గురువారం వార్డు మెంబర్ అగ్గి ప్రసాద్ అండర్ డ్రైనేజీ మరమ్మతు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ చించేటి కృష్ణ,ఏ ఏం సి డైరెక్టర్ సి నర్సింలు, వార్డు మెంబర్లు శివగల్ల ప్రవీణ్, బొమ్మగళ్ళ నర్సింలు, శివగళ్ల సురేష్ ,అగ్గి మమత సూరి, నాయకులు నవీన్ రెడ్డి,రాజు,బాలకృష్ణ, పాల్గొన్నారు.


నందిగామ ఒకటో వార్డులో అండర్ డ్రైనేజీ పనులను మరమ్మతులు చేపట్టిన అగ్గిప్రసాద్

## గ్రామాభివృద్ధికి తోడ్పడాలి


సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎంపిడిఒ ప్రవీణ్‌కుమార్

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 8,(ప్రభాతవార్త):** నూతనంగ ఎన్నికైన ప్రజా ప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నూతన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సర్పంచ్‌లకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి పనిచేస్తే గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతాయని అన్నారు. అందరూ కలికట్టుగ పని చేయాలని ఆయన పేర్కొన్నారు.

**పెద్ద ఎల్కిచర్లలో**

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో గురువారం గ్రామ పంచాయితీ పాలక వర్గాన్ని పాఠశాల ఉపధ్యాయులు పన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధాయుడు కృష్ణ, ఉపాధ్యాయులు సురేష్‌రెడ్డి, రాములు, విష్ణు, నవీన్, శ్యామల, సుజాత, మంజుల, పద్మజ, నవనీతలు సర్పంచ్ సోనీ శేఖర్, ఉస సర్పంచ్ బాల్‌రాజులతో పాటు వార్డు సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రనగర్ గ్రామస్తుల నిరసన

**జిల్లేడు చౌదరిగూడెం, జనవరి 8, ప్రభాతవార్త:** జిల్లేడు చౌదరిగుడా మండల పరిధిలోని ఇంద్రనగర్ గ్రామంలో దాతల సహకారంతో నిర్మించిన పాఠశాల భవనంలో మండల పరిషత్ కార్యాలయ నిర్వహణ కోసం అధికారులు పరిశీలించడానికి గ్రామ సర్పంచ్ మహబూబ్ బీ తో పాటు గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయమై తహసిల్దార్, ఎంపిడిఒ, ఎంఇఒ, డిపిఓలకు వినతి పత్రాలు అందజేశారు. ఎందరో విద్యావంతులను తయారుచేసిన ఇంద్రనగర్ ఉన్నత పాఠశాల రోజురోజుకు విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్న తరుణంలో సర్పంచ్ మహబూబ్ బీ తనయుడు అక్రమ్, గ్రామస్తుల కోరికమేరకు ఇంద్రనగర్ గ్రామంలో బిసి గురుకుల పాఠశాలను మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మంజూరు చేశారు. ఆ సమయంలో గ్రామస్తులు ముందుకువచ్చి ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులను కల్పించి బిసి గురుకులాను అట్టహాసంగా ప్రారంభించారు. జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ఉన్నత పాఠశాల ఒకే ప్రహరీలో ఉండడంతో సర్పంచ్ తనయుడు అక్రమ్ దాతల సహకారంతో ప్రాథమిక పాఠశాలలో ఉన్న ప్రభుత్వ స్థలంలో ఐదు గదులతో నూతన పాఠశాలను ఏర్పాటు చేశారు. గత రెండేళ్ల విద్యార్థులు దాతల సహకారంతో నిర్మించిన పాఠశాలలోని విద్యను అభ్యసించారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 2026 నుంచి బిసి గురుకుల అక్కడి నుంచి షాద్నగర్‌కు తరలించారు. దీంతో తిరిగి దాతల సహకారంతో నిర్మించిన భవనం నుంచి విద్యార్థులు పాత పాఠశాల భవనంలోకి వెళ్లారు. ప్రస్తుతం దాతల సహకారంతో నిర్మించిన భవనం ఖాళీగా ఉంది. ఇదే పాఠశాల ఆవరణ ముందు ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరి ఉంది. ఉన్నత పాఠశాల విద్యార్థులు పాత భవనంలోకి మారడంతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఈ కొత్త భవనం కేటాయిస్తే బాగుంటుందని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఖాళీగా ఉన్న పాఠశాల భవనంలోకి మండల పరిషత్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం కోసం అధికారులు పరిశీలించడంతో గ్రామస్తులు ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యాభివృద్ధి కోసం ఎందరో దాతలు శక్తి వంచన లేకుండా కృషిచేసి భవనం నిర్మిస్తే నేడు పరిపాలన సౌలభ్యం కోసం అధికారులు పాఠశాల భవనంలోకి వస్తే ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వచ్చిపోయే వాహనాలతో ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటుంది. పాఠశాల కోసం నిర్మించిన భవనాన్ని మరో పాఠశాల విద్యార్థులు ఉపయోగించుకోవాలన్న ఉద్దేశంతో గ్రామస్తులు అధికారులకు ఎంపిడిఒ కార్యాలయాన్ని వ్యతిరేకిస్తూ వినతి పత్రాలు అందజేశారు. ఉన్నతమైన లక్ష ్యంతో భవనం నిర్మిస్తే అధికారులు ఇలా సొంత నిర్ణయాలు తీసుకొని పాఠశాల భవనంలో ఎంపిడిఒ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ఎంత మాత్రం సరికాదని గ్రామస్తులు విషయం తెలిసిన వారందరూ సూచిస్తున్నారు. కానీ నేడు కొందరు అధికారులు సొంత నిర్ణయాలు తీసుకొని పాఠశాల భవనాన్ని తమ తమ కార్యాలయాలకు అనుకూలంగా ఉంటుందని పరిశీలించడం ఎంత మాత్రం సరికాదని అంటున్నారు.. పాఠశాలలో ఎంపిడిఒ భవనాన్ని ఏర్పాటు చేయకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దాతల గ్రామస్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఎంపిడిఒ కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడానికి అధికారులు భావిస్తే గ్రామస్తులందరం పాఠశాల ఎదుట ఆందోళన కార్యక్రమానికి సిద్ధంగా ఉంటామని, విద్యాభివృద్ధి కోసం వేసిన ముందడుగుకు ఎలాంటి ఆటంకం కలిగినా సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# మా పాఠశాలలో ఎంపిడివో ఆఫీసు వద్దు


అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

## ధారూర్ పిహెచ్‌సిలో అసిస్టెంట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ధారూరు, జనవరి 8, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి గురువారం ధారూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి పనితీరు, వైద్య సేవల లభ్యత, రికార్డుల నిర్వహణ ను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలో భాగంగా అసిస్టెంట్ కలెక్టర్ ఆసుపత్రిలోని స్టాక్ రిజిస్టర్ల ు, సిబ్బంది హాజరు పట్టిక ు తనిఖీ చేశారు. మందుల నిల్వలు ఏ మేరకు ఉన్నాయి..రోగులకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. రికార్డుల నిర్వహణలో ఏవైనా లోపాలు ఉంటే సరిదిద్దుకోవాలని సూచించారు. ఆయనతోపాటు తహసిల్దార్ సాజిదా బేగం,పిహెచ్సి డాక్టర్ శాంతి, పిహెచ్సి సిబ్బంది తదితరులు ఉన్నారు.


ఆసుపత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్

## ఆమనగల్లు ఎసిపి పరిధిలోకి కడ్తాల్‌ను చేర్చండి


సిపి సుధీర్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

**ఆమనగల్లు, జనవరి8, ప్రభాతవార్త:** ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన ఆమనగల్లు ఎసిపి పరిధిలో ఆమనగల్లు పూర్వసమితి కడ్తాల పోలీస్‌స్టేషన్‌ను విలీనం చేయాలని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్‌బాబును కోరారు. 15కిలోమీటర్ల దూరంలోని కడ్తాల పోలీస్‌స్టేషన్‌ను ఆమనగల్లు ఎసిపి పరిధిలోకి తీసుకువస్తే ఈప్రాంత ప్రజలకు సౌకర్యవంతమైన సేవలందుతాయని ఆయన వివరించారు. గురువారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన కమిషనరేట్ కార్యాలయాన్ని సందర్శించి కమీషనర్ సుధీర్‌బాబును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈమేరకు కడ్తాల పిఎస్‌తోపాటు ఆమనగల్లు ఎసిపి శాఖను మహేశ్వరం డిసిపి కార్యాలయపరిధిలో విలీనం చేయాలని కోరాను. అంతకుముందు ఎమ్మెల్యే కసిరెడ్డి ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌కు కమిషనర్‌గా నియమితులైన సుధీర్‌బాబును పూలబోకేను అందించి శాలువా కప్పి అభినందించారు.

**ఆర్అండ్‌బి శాఖపై సమీక్ష.....**

ఆమనగల్లు పూర్వసమితి పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి, మాడ్గుల మండలాల ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్అండ్‌బి అధికారులతో గురువారం కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో డిఇతోపాటు నాలుగు మండలాల అధికారులతో ఆయన సమావేశమై జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు, మిషన్ భగీరథ త్రాగునీరు సరఫరా వంటి వాటిపై పురోగతిని తెలుసుకున్నారు. పనులలో నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన కేటాయించిన గడువులోపు పూర్తిచేయాలని సూచించారు. ప్రభుత్వలక్ష్యం నెరవేరేలా పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. సమావేశంలో డిఇ నాగలక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, ఎఇలు కృష్ణయ్య, పరమేశ్, అభిషేక్, సాయికిరణ్, విజయ్, శ్రావ్య, ధీరజ్ తదితరులు ఉన్నారు.

## పాలకులుగా కాకుండా ప్రజలకు సేవకులుగా పనిచేయండి

### చిన్న జీయర్ స్వామి
### సర్పంచ్ కొమ్ము కృష్ణపద్మ దంపతులకు సూచన


చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు తీసుకుంటున్న సర్పంచ్ కొమ్ము కృష్ణ దంపతులు.


చిన్న జీయర్ స్వామి సమక్షంలో మాట్లాడుతున్న సర్పంచ్ కొమ్ము కృష్ణ.

**నందిగామ, జనవరి 8, ప్రభాతవార్త:** నందిగామ సర్పంచ్‌గా గెలిచిన కొమ్ముకృష్ణ పద్మ దంపతులు గురువారం ముచ్చింతల్‌లోని శ్రీశ్రీశ్రీ శ్రీదండి రామానుజ చిన్న జీయర్ స్వామిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. నందిగామ మండలాలలో గెలిచిన సర్పంచ్‌లను చిన్న జీయర్ స్వామి శాలువాలు వేసి సత్కరించారు. పాలకులుగా కాకుండా.. ప్రజలకు సేవకులుగా పనిచేసి పల్లెల ప్రగతికి కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవాలని సర్పంచులకు సూచించినట్లు సన్మాన గ్రహీత సర్పంచ్ కొమ్ము కృష్ణ తెలిపారు. స్వామిని కలిసిన వారిలో అప్పారెడ్డి గూడ సర్పంచ్ మల్లేష్, ఉపసర్పంచ్ ప్రభు, నందిగామ ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## రైతులకు సరిపోయే యూరియా అందుబాటులో ఉంది

### రైతులు ఆందోళన చందనవసరం లేదు
### మండల వ్యవసాయ అధికారిని రేణుక చక్రవర్తిని

**తలకొండపల్లి, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత సీజన్లో రైతులకు అవసరమాగు యూరియాను అందుబాటులో ఉంచిందని రైతులెవరు యూరియా కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదని తలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తిని అన్నారు. గురువారం నాడు తల కొండపల్లి మండల కేంద్రంలోని యూరియా అందిస్తున్న ప్రైవేటు డీలర్ షాపులను సింగల్ విండో కార్యాలయాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం యూరియా బుకింగ్ పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వ్యవసాయ అధికారిని రేణుక చక్రవర్తిని మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్లో రైతులకు సరిపోను యూరియా మండలంలో అందుబాటులో ఉందని, యూరియా కోసం రైతులు చింతించవలసిన అవసరం లేదన్నారు. మండలంలోని అధికృత డీలర్ల అలాంటి సరిపోను యూరియా అందుబాటులో ఉందని డీలర్ ఎవరు ఎలాంటి బ్లాక్ చేసిన వారిపై చర్యలు తప్పవు అన్నారు. రైతులు తమ పంటకు కావలసిన యూరియాను మాత్రమే వినియోగించుకోవాలని అధిక మోతాదులో యూరియా వాడడం వల్ల సారవంతం తగ్గి పంట నష్టపోయే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ శాఖ తగు చర్యలు తీసుకుంటుందన్నారు. యూరియా కావలసిన రైతులు తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రబీకి ఇప్పటివరకు 10 850 బ్యాగులు రైతులకు అందించామని, ప్రస్తుతం తలకొండపల్లి మండలంలోని తల కొండపల్లి ,చుక్కాపూర్ , గట్టుప్పలపల్లి, గ్రామాల్లోని సింగల్ విండో కార్యాలయాల్లో, ప్రైవేటు డీలర్ షాపుల నుంచి ప్రతిరోజు వెయ్యి బస్తాలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోపరుచుకోవాలని ఆమె వివరించారు.


తలకొండపల్లిలో రైతులకు యూరియా యాప్ గురించి వివరిస్తున్న వ్యవసాయ అధికారిని రేణుక చక్రవర్తిని

## ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరం

### సర్పంచ్ ప్రవీణ్ కుమార్

**కుల్కచర్ల,జనవరి 8, ప్రభాతవార్త:** క్రీడలు, మానసిక, శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని, త్రి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో ఆసక్తి పెంచుకోవాలని సర్పంచ్ దండె ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కుసుమసముద్రం గ్రామంలో సంక్రాంతి సంబురాల్లో భాగంగా వాలీబాల్, మరియు కబడ్డి టోర్నమెంట్ క్రీడలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. క్రీడప్రాంగణం ఏర్పాటుకు డోజర్ సయంతో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..విద్యార్థులు, యువకులు తమకు ఇష్టమైన క్రీడలపై అభిరుచి పెంచుకొని ఉన్నతంగా రాణించాలనిఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు శ్రీనివాస్, బాల్‌రెడ్డి, ప్రేమ్ కుమార్, లాలు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


క్రీడాప్రాంగణంని శుభ్రం చేయిస్తున్న సర్పంచ్


నర్సరీ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ రాజు నాయక్

## వేగవంతంగా నర్సరీ పనులు

**కుల్కచర్ల,జనవరి 8, ప్రభాతవార్త:** వేగవంతంగా నర్సరీ పనులు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ రాజు నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎర్రగొంవిడ్ తాండ గ్రామ పంచాయతీలో నర్సరీలో జరుగుతున్న పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజు నాయక్ మాట్లాడుతూ.. ఉపాది హామి కింద నర్సరీ మొక్కల పెంచుటకు ఏర్పాట్లు చేస్తునట్లు తెలిపారు. గ్రామఅభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు.

## ప్రభుత్వ భవనాలకు భూమి చూపించండి

### సర్పంచ్ శాంతి తులసి రామ్ నాయక్


తాహసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సర్పంచ్

**కుల్కచర్ల,జనవరి 8, ప్రభాతవార్త :** పటేష్ చెరువు తాండ గ్రామ పంచాయతీలో ప్రభుత్వ భవనాలు నిర్మించడానికి ప్రభుత్వ భూములను చూపించాలని సర్పంచ్ శాంతి తులసి రామ్ నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో తాసిల్దార్‌మనోహర్ చక్రవర్తికి స్థానిక నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శాంతి తులసి రామ్ నాయక్ మాట్లాడుతూ..పటేష్ చెరువు తాండ గ్రామ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ద్వాక్రా భవనం, మరియు రైతులకు స్టనేజ్ గోదాం నిర్మించుటకు ప్రభుత్వ భూమిని చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆశోక్ కుమార్, ఉప సర్పంచ్ గోపాల్, వార్డు సభ్యులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**కుల్కచర్ల,జనవరి 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామంలో బొక్క చిన్నఅంజిలయ్య (27) అకస్మాత్తుగా మృతి చెందాడు. గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ చిన్న రాములు బొక్క చిన్నఅంజిలయ్య కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తంరూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ కొండయ్య గౌడ్, ఉప సర్పంచ్ సంధ్య ప్రభాకర్ గౌడ్, వార్డుసభ్యులు గణేష్,చంద్రయ్య, బాలయ్య, వెంకటయ్య, హనుమంతు, బుగ్గయ్య, అనంతయ్య, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సర్పంచి మంజుల ఆర్థిక సాయం

### పరామర్శించిన మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్

**తలకొండపల్లి,జనవరి 8, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గడ్డమీద తండా గ్రామపంచాయతీ పరిధిలో రాత్లవత్ రాజు అనే వ్యక్తి గుండెపోటు గుర్రై నిన్న హైదరాబాదులో మృతి చెందాడు. గురువారం నాడు మృతుని కుటుంబ సభ్యులను గడ్డమీద తండా మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్ పరమర్శించారు. చిన్న వయసులో రాజు మృతి చెందడం కుటుంబానికి తీరని లోటు అని ఈ సందర్భంగా తెలిపారు .అనంతరం ఉప్పల ట్రస్టు నుంచి 3వేల రూపాయలు అందజేశారు.ఆయన వెంట బిమ్లా నాయక్ చక్రి నాయక్ ఉన్నారు.



**మంజుల ఆర్థిక సహాయం**

గడ్డమీద తండాలో ఆకస్మాత్తుగా గుండె పోటుకు గుర్రై మృతిచెందిన రత్లవత్ రాజు కుటుంబసభ్యులను గురువారం సర్పంచిగా పోటీచేసిన మంజుల పరామర్శించి వ్యక్తిగతంగా 5000 వేల ఆర్థిక సహాయం చేశారు.

## పేద కుటుంబాలకు అండగా ఉంటాం

### సర్పంచ్ చంద్రభూపాల్ రావు

**కుల్కచర్ల,జనవరి 8 ప్రభాతవార్త :** పేద కుంటుంబాలకు అండగా ఉంటామని సర్పంచ్ చంద్రభూపాల్ రావు,మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజనేయులు అన్నారు. గురువారం మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామానికి చెందిన దుప్పుసాయమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.సర్పంచ్ చంద్రభూపాల్ రావు,మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజనేయులు దుప్పుసాయమ్మ కుటుంబాని పరమర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.10,700 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేద కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోల్ల భవాని భిమయ్య, షర్పదీన్, సోమలింగం, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న నేతలు



నూతన పాలకవర్గాన్ని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

## నూతన పాలకవర్గానికి సన్మానం

**ధారూరు, జనవరి 8, ప్రభాతవార్త :** ధారూర్ మండల పరిధిలోని రాజపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అపర్ణ, ఉపాధ్యాయులు బృందం ఆధ్వర్యంలో నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. గ్రామంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి, పాఠశాల అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా కోరారు. సన్మాన కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ దివ్య శ్రీశైలం, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు ఉపాధ్యాయులు సాదర స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, శాలువాలతో వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె. మాణిక్యం, సి. శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాంరెడ్డి, అంగన్వాడి టీచర్ పద్మ, ఉప సర్పంచ్ నాజియా బేగం, వార్డు సభ్యులు అ ౦వ్యా, బాబయ్య, మమత, వినయ్ కుమార్, వెంకటయ్య. తాజుద్దీన్, శిరీష, గ్రామస్థులు మల్లేశం, శ్రీనివాస్, శ్రీశైలం, లక్ష్మీ, శంకరమ్మ, బందెల్లి, శ్రీశైలం, ప్రవీణ్ పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో ఘనంగా ప్రత్యేకపూజలు

**పూడూరు, జనవరి 8, ప్రభాతవార్త :** పూడూరు మండల కేంద్రం సమీపంలోని శ్రీసాయిమందిరంలో గురువారం సాయిబాబాకు ప్రత్యేకపూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీసంఖ్యలో పాల్గొని తమమ్రొక్కులు తీర్చుకున్నారు. పలు గ్రామాల భజన మండలీలలు పాల్గొని రాకమచెర్ల శ్రీ వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు. అదేవిధంగా సాయిమందిరంలో జరిగిన ఉచిత వైద్యశిబిరానికి 150మంది రోగులు హాజరై వైద్యపరీక్షలు నిర్వహించుకున్నారు. ఇందులో కంటికి సంబంధించిన సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్‌కు తరలించారు. మిగతా రోగులకు ఇక్కడే ఉచిత మందులను అందజేశారు. ఈ సందర్భంగా మందిరం యజమాని ఏఎస్ నారాయణ అధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. నరేందర్, అన్వర్, ఖాజా మందిరం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేసిన బిజెపి నేతలు

**కుల్కచర్ల, జనవరి 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామంలో బొక్క చిన్నఅంజిలయ్య అకస్మాత్తుగా మృతి చెందాడు. గ్రామ బిజెపి నాయకులు ఆధ్వర్యంలో బొక్క చిన్నఅంజిలయ్య కుటుంబాని పరమర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ. 8వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లి కన్వీనర్ గడుసు మహిపాల్, కృష్ణయ్య, నరేష్, కృష్ణయ్య, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



మంద కృష్ణ మాదిగ ను కలిసిన యాచారం సర్పంచ్ మస్కు అనిత శరణం

## మందకృష్ణ మాదిగని కలిసిన సర్పంచ్ అనిత శరణం

**యాచారం , జనవరి8, ప్రభాతవార్త:** అభివృద్ధిలో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని అడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయాలని సర్పంచ్ మస్కు అనిత శరణం సూచన చేశారు. యాచారం గ్రామ సర్పంచ్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా పుష్ప గుచ్చి అందజేశారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ.. సర్పంచ్ లు నిరుపేదల సంక్షేమం కోసం కృషి చేస్తూ వారి అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేయాలన్నారు. సంక్షేమ పథకాలు నిరుపేద అరులైన లబ్ధిదారులకు అందేలా కృషి చేయాలి అన్నారు. శరణం కరోబార్గా పనిచేసి సర్పంచిగా వారి కుటుంబం నుండి ఎన్నికవ్వడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన పాలన కోసం పనిచేయాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో యాచారం గ్రామ సర్పంచ్ మస్కు అనిత శరణం వార్డు సభ్యులు జోగు అంజయ్య, మస్కు యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మస్కు రమేష్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మస్క్ మహేందర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతల సాయిలు, మస్కు యాదయ్య మస్క్ శ్రీనివాస్ ఎలిమినేటి యాదయ్య, మస్కు యాదయ్య, మస్కు కృష్ణయ్య, మస్కు అబ్బాయా మస్కు అశోక్, మస్కు ప్రవీణ్ మస్కు శ్రీశైలం, మస్కు ప్రవీణ్ బుర్ర శామ్, మస్క్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న సర్పంచ్

## నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్‌పై ప్రతిపక్షాల అభిప్రాయాన్ని సేకరించాలి

**దౌల్తాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకంపై ప్రతిపక్షాల అభిప్రాయాన్ని సేకరించాలని కోరుతూ దౌల్తాబాద్ మండలంలో గురువారంరోజు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ.. దౌల్తాబాద్ మండలంలో శ్రీ వెంకటేశ్వర దేవాలయం దగ్గర గురువారంరోజు నిర్వహించిన నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్‌పై ప్రజాప్రాయ సేకరణలో దౌల్తాబాద్ మండలంలో ఉన్నటువంటి ప్రతిపక్షాలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సమావేశం నిర్వహించారని అన్నారు. కావున ఏ గ్రామాలకు ఎలాంటి నష్టం జరుగుతుందో ఆ గ్రామాలలో చర్చించిన తర్వాత గ్రామ ప్రజల ప్రజాభిప్రాయాన్ని గౌరవించి, ప్రతిపక్షాల అభిప్రాయాన్ని తెలుసుకొని మళ్లీ సభ నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

..సర్పంచ్ మద్దెలగట్టు భార్గవి

**పెద్దేముల్, జనవరి 8, ప్రభాతవార్త:** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ మద్దెలగట్టు భార్గవి అన్నారు. గురువారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లోని డ్వాక్ర భవనంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను సర్పంచ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భార్గవిమాట్లాడుతూ



సమాజంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైందని అన్నారు. మహిళలు కుటుంబానికి వెన్నెముఖగా, పిల్లల అభివృద్ధిలో, ఆరోగ్యసంరక్షణలో, ఆర్థికవ్యవస్థలో, రాజకీయాల లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అన్నారు. దేశ పురోగతిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక పురోభివృద్ధికి ఎంతో కృషిచేస్తోందని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. ప్రజాప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికి అందేలా కృషిచేస్తామని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగాప్రతిఒక్కరు ప్రజాప్రభుత్వానికి సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంజీవ్‌కుమార్, ఉపసర్పంచ్ మోహిద్, మాజీ యంపిటిసి యాలటి శ్రీనివాస్, వార్డు మెంబర్లు గొబ్బురు రమేష్, ధన్‌రాజ్, సీసీ మంజుల, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు యాలటి పావని, కార్యదర్శులు మంతటి మంజుల, రెగొండి భార్గవి, కోశాధికారి వై. లక్ష్మి, విఓఏలు అంజన్‌కుమార్, ఇస్మాయిలప్ప పాల్గొన్నారు.

నారాయణపేట -కొడంగల్

## లిఫ్ట్ ఇరిగేషన్‌పై ప్రజాభిప్రాయ సేకరణ



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న దౌల్తాబాద్ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి

**దౌల్తాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకంపై గురువారంరోజు వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక వెంకటేశ్వర టెంపుల్ సమీపంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజేశ్వరి, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్‌లు మాట్లాడుతూ... నారానపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నారాయణపేట, వికారాబాద్ జిల్లాలోని కరువు పీడిత ప్రాంతాలలో 40,470 హెక్టార్ల(1 లక్ష ఎకరాలు)కు నీటి పారుదలనిఅందించడానికి ప్రతిపాదించబడిందని, మక్తాల్, ఊట్కూరు, నారాయణపేట, మద్దూరు ,కోస్గి, దన్వాడ, దామరిగిద్ద, దౌల్తాబాద్, కొడంగల్ , బొంరాస్‌పేట్ వంటి పది మండలాల్లోని 123 గ్రామాల్లో సుమారు 6 అక్షలకు పైగా జనాభాకు త్రాగునీటి, సాగునీటి ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ బహుళ దశల పంపింగ్, గ్రావిటి నెట్‌వర్క్ ద్వారా బూద్పూర్ బ్యాలెన్సి ంగ్ రిజర్వాయర్ నుండి ఏటా 7.10 టిఎంసీలా నీరు ఎత్తిపోస్తుందని, ప్రాజెక్టు మొత్తం వ్యయం సుమారు రూ. 4885 కోట్లు అని అన్నారు. అనంతరం ఆయా మండలాల్లోని ఆయా గ్రామాల అఖిలపక్ష నాయకులు, రైతుల యొక్క అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ జోసేఫ్, సీఈఈ ఎ. సత్యనారాయణరెడ్డి, డీఈఈ కిరణ్ కుమార్, ఎడబ్లూఈలు శ్రీకాంత్, వంశీ, వెంకట్, దౌల్తాబాద్ తహసీల్దార్ గాయత్రి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాన్ని మైసమ్మ తల్లి చల్లగా చూడాలి

మైసమ్మ పండుగలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**కొందుర్గు, జనవరి 8, ప్రభాతవార్త:** మైసమ్మ తల్లి ముటుకూరు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు చల్లగా చూడాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా శాసనమండలి సభ్యులు నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి కోరారు. బుధవారము మండల పరిధిలోని ముట్పూర్ గ్రామంలో జరిగిన మైసమ్మ పండుగ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామములో సిరి సంపదలు కలిగేలా, పంటలు దిగుబడి బాగా వచ్చేలా దీవెనలు ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తగల పాల్గొన్నారు.

## రాంపూర్ అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రాసనలు

**తలకొండపల్లి ,జనవరి8, ప్రభాత వార్త:** అమంగల్ వెసిడిఎస్ ప్రాజెక్టులో తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ సెక్టార్ లోని రాంపూర్ 1, 2,.. అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రసన్న కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు 100 పౌష్టికాహారం అందించి రక్తహీనతను అధిగమించాలని గ్రామ సర్పంచ్ నిర్మల శ్రీశైలం యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రతపై అవగాహన అంగన్వాడి నుంచి పౌష్టికాహారం అందరూ తల్లులు పిల్లలు వినియోగించుకోవాలని చెప్పడం జరిగింది చిన్నపిల్లలకు అంగన్వాడి తొలిమెట్టు సర్పంచ్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ అంగన్వాడి కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ . అంగన్వాడి పిల్లలకు అవసరమైన కుర్చీలు ఆట బొమ్మలు ఇప్పిస్తానని చెప్పారు. గ్రామ సర్పంచ్ నిర్మల శ్రీశైలం యాదవ్ సూపర్వైజర్ తిరుమల అంగన్వాడి టీచర్స్ ఎం పద్మ మరియు లక్ష్మీ మ్రదేవి మరియు హెల్పర్స్ సునీత నాగమణి మరియు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయుడు ఖబీర్ వార్డ్ నెంబర్ సునీత గర్భిణీలు తల్లులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం



అంగన్వాడీ పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమములో సర్పంచ్ శ్రీశైలం యాదవ్

## అంగన్‌వాడి కేంద్రానికి ఎస్‌బిఐ చేయూత



అంగన్‌వాడి కేంద్రానికి టీవీ, ఉపకరణాలు అందజేస్తున్న మేడ్చల్ ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస రావు

**మేడ్చల్, జనవరి 8. ప్రభాతవార్త :** ఎస్‌బిఐ పాన్ ఇండియా సిఎస్ఐ ఆక్టివిటీస్ కార్యక్రమంలో భాగంగా గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధి కండ్లకోయ గ్రామంలోని అంగన్ వాడి కేంద్రానికి ఎల్ఈడీ టీవీతో పాటు పిల్లలకు ఉప కరణాలు అందజేశారు. ప్లేట్లు, గ్లాసులు, పెన్నులు, బ్యాగులు తదితర వాటిని మేడ్చల్ ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస చిన్నారులకు అందిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ హంసరాణి, అంగన్‌వాడి సూపర్‌వైజర్ హైమావతి, టీచర్ సుధారాణి, నాయకుడు కృష్ణాగౌడ్, మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ చైర్మన్‌లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌ను సన్మానిస్తున్న గోవర్ధన్

## తహశీల్దార్ చంద్రశేఖర్‌కు సన్మానం

**ఘట్‌కేసర్, జనవరి 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ తహశీల్దార్ భీమర్తి చంద్రశేఖర్‌ను బుధవారం బిఎస్‌పి నాయకులు గ్యార గోవర్ధన్ సన్మానించారు. తహశీల్ కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. భూసమస్యల పరిష్కారానికి సహకరించాలని గోవర్ధన్ కోరారు. ఆయన వెంట కిన్నెర రవీందర్, జొర్రిగల రఘు, మోహన్, గణేశ్, భానుగౌడ్‌లు ఉన్నారు.

## ఘట్‌కేసర్ సర్కిల్ డిసి వాణికి సన్మానాల వెల్లువ



డిసి వాణికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నర్సింగ్‌రావు



డిసి వాణికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**ఘట్‌కేసర్, జనవరి 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అల్లూరి వాణికి సన్మానాల వెల్లువ కొనసాగుతున్నది. మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు వచ్చి డిసిని పరిచయం చేసుకొని శాలువాలతో సన్మానిస్తున్నారు. లోక్‌జనశక్తి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిప్పల నర్సి ంగ్‌రావు డిసిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట పసుమాల సహదేవ్, ఎల్లోల యాదగిరి, ఎం. వెంకటేశ్‌లు ఉన్నారు.

### ఘట్‌కేసర్ సమస్యలను పరిష్కరించాలని వినతి

**ఘట్‌కేసర్, జనవరి 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్ ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటి కమీషనర్ వాణిని కలిసి వినతిపత్రం అందజేశారు. రైల్వేవంతెనకు ఇరువైపులా రోడ్డు వెడల్పు చేసి కృష్ణానీటి పైపు, విద్యుత్ స్తంభాలు తొలగించి వాహనాల రాకపోకలకు ఏర్పాటు చేసేందుకు నిధులు కేటాయించాలని కోరారు. డివిజన్ పరిధిలలో నీటిసమస్యను పరిష్కరించాలని ఈవిషయమై గతంలో అదనపు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసినప్పటికి ఏలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. డివిజన్ పరిధిలో పారిశుద్యం అస్తవ్యస్తంగా ఉందని పట్టణంలో లైటింగ్, శానిటేషన్ పనులు చేయించాలని, కుక్కలు, కోతుల బెడద ఎక్కువగా ఉందని తగిన చర్యలు చేపట్టాలని, ఆసుపత్రిలో కుక్క, పాము కాటు వ్యాక్సినేషన్ అందుబాటులో ఉండేలా, పాత మున్సిపల్ కార్యాలయాన్ని డివిజన్ ఆఫీసుగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈసందర్భంగా ప్రజావాణి కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు డీసీ వాణిని సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపిటిసి మేకల నర్సి ంగ్‌రావు, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, షేక్‌జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## అండాల్ అమ్మవారికి రంగరాజన్ పూజలు

**ఘట్‌కేసర్, జనవరి 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత రంగమన్నార్‌నాయకస్వామి దేవాలయాన్ని చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ సందర్శించారు. ధనుర్మాసం సందర్భంగా ఆయన ఆలయానికి విచ్చేయగా ధర్మకర్తలు మంగళవాయిద్యాలు, మంత్రోచ్చారణాలతో స్వాగతం పలికారు. రంగరాజన్ అండాల్ అమ్మవారిని, రంగనాయకస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ధర్మకర్తలు ఆయన ఆశీర్వచనం చేసి సత్కరించి చిలుకూరు బాలాజీ వెంకటేశ్వరస్వామికి అమ్మవారి మాలను పంపించారు.



గోదాదేవిని దర్శించుకున్న రంగరాజన్



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న శంకర్‌యాదవ్

## సిఎం సహాయ నిధి పేదల పాలిట వరం

**మోమిన్‌పేట్, జనవరి 8, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనేకమంది నిరుపేదల పాలిటవరం అని మండల పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం మోమిన్ పేట మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 40 మంది లబ్ధిదారులకుగా ను రూ. 21,11,500 విలువ గల సిఎం రిలీఫ్ చెక్కుల ౦ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ ఆదేశా నుసారం నేటి చెక్కుల ౦ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నాయకులు, జిల్లా నాయకులు ఎజాజ్ పటేల్, ఎరాజ్ పాషా ఆయా గ్రామాల ూతన సర్పంచులు సురెందర్, శ్రీనివాస్, ఉపసర్పంచ్ రమేష్, నాయకులు రఘురాం రెడ్డి, కిరణ్ కుమార్, మోహన్ రెడ్డి, సంజీవరెడ్డి, ప్రభుసాగర్, శ్రీశైలం, లక్ష్మన్, సాయి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తా

నూతన సర్పంచుల సంఘం అధ్యక్షులు సురేందర్



మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన సురేందర్

**మోమిన్‌పేట్, జనవరి 8, ప్రభాతవార్త :** మోమిన్‌పేట మండల సర్పంచుల సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్కేపల్లి గ్రామ సర్పంచ్ కోస్గి సురేందర్‌ను ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు. గురువారం మోమిన్ పేట మండల పరిధిలోని బికెఆర్ ఫంక్షన్‌హాల్‌లో మండల పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచుల అభిప్రాయం మేరకు ఎ న్నుకున్నట్లు తీర్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కోస్గి సురేందర్ మాట్లాడుతు నాపై నమ్మకముంచి న న్ను మోమిన్ పేట మండల సర్పంచుల కోరం అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, అన్ని గ్రామాల సర్పంచులందరికి , కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నాయకులకు, పెద్దలందరికీ , నా మిత్రులందరికీ , కార్యకర్తలందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, సర్పంచుల సమస్యల పరిష్కారము, సర్పంచుల సంక్షేమం దిశగా ముందుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నూతన సర్పంచులు, ఉప సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగుల డైరీ ఆవిష్కరిస్తున్న నేతలు

## ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ

**తాండూరు, జనవరి 8, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల సంఘం తాండూరు డిపో 2026 డైరీని ఆవిష్కరించారు. గురువారం తాండూరు ఆర్టీసి డిపో ప్రాంగణంలో తెలంగాణ జనసమితి కన్వీనర్, ఆర్‌టిసి డిపో మాజీ అధ్యక్షులు సాంబూరు సోమశేఖర్, ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగులతో కలిసి 2026 నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ.. అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పదవి విరమణ జీవిత విరామం కాదని, ఉద్యోగ బాధ్యతల నుండి విరామం పొంది కుటుంబానికి ఎక్కువ సమయం కేటాయిస్తూనే.. సామాజిక బాధ్యతలను కూడా నిర్వర్తించాలని తెలిపారు. అందరు విశ్రాంత ఉద్యోగులను కూడా ఏకం చేసుకొని సామాజిక సమస్యలపై పోరాటం చేస్తున్న వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు ఎండి సాధిఖ్, జబ్బార్, సంజీవ్‌కుమార్, లక్ష్మయ్య, ఎంఎస్ రెడ్డి, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపు ఇంచార్జ్‌ని తొలగించాలి

**మేడ్చల్, జనవరి 8. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని అత్వెల్లిలో గల రేషన్ దుకాణాన్ని కొనసాగిస్తున్న ఇంచార్జ్ డీలర్ స్వర్ణలతను తొలగించి కొత్త నియామకాన్ని చేపట్టాలని మేడ్చల్‌కు చెందిన పంజగారి అంజనేయులు డిమాండ్ చేశాడు. గత 15 సంవత్సరాలు ఒకరినే ఇంచార్జ్‌గా నియమించి రేషన్ షాపును నడిపించడం సరికాదని, అధికారులు స్పందించి కొత్తవారిని నియమించాలని కోరాడు.



## ఎల్లవేళలా అండగా బిఆర్ఎస్ పార్టీ

-డాక్టర్ మెతుకు ఆనంద్

**మోమిన్‌పేట్, జనవరి 8, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం మోమిన్ పేట్ మండల కేంద్రంలోని ఎజెఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొని మాట్లాడుతూ, మండల బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన మరియు పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్పంచ్ అనేది పవర్ ఫుల్ పోస్ట్ సర్పంచ్ లేకుంటే గ్రామంలో ఏ కార్యక్రమం జరగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ ఎప్పుడూ ఉంటుందో, ఎప్పుడూ పోతుందో రోజు చూస్తూనే ఉన్నాం. అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రోజు జనరేటర్ పెట్టుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో 24, గంటలు కరెంటు ఉండేది. గ్రామాల్లో కెసిఆర్ అమలుచేసిన ప నులు చేయండి, మిమల్ని ప్రజలు గుర్తుపెట్టుకుంటారన్నారు. మీ మీద తప్పుడు కేసులు పెడితే ఎవరు భయపడవద్దు, మీకు అండగా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. తప్పుడు కేసులు పెట్టిన వాళ్ల పేర్లు పింక్‌బుక్‌లో రాసుకుంటున్నాం అని అన్నారు. ప్రభుత్వంలో ఇలాంటి అక్రమ కేసులు ఎప్పుడూ పెట్టలేదు, మనం అ నుకుంటే రేవంత్ రెడ్డి ఆరోజు ప్రజల్లో తిరగకపోతుండే. కొత్తగా గెలిచిన సర్పంచ్‌లకు ప్రభుత్వం డబ్బులు ఆపేస్తే పార్టీ దృష్టికి తీసుకురావాలని అన్నారు. పార్టీ మీకు అండగా ఉంటుంది ఎవరు అధైర్యపడద్దు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిఎస్ఇడబ్ల్యుఐడిసి మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, నూతన సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.